# తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్

## ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం

## ద్వితీయ భాష - తెలుగు : భాగం – II

## మాదిరి ప్రశ్నపత్రం

**సమయం : 3 గంటలు** **మార్కులు : 100**

గమనిక : ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలను వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ కింది పద్యాలలో **ఒకదానికి** పాదభంగం లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. (1×6=6)

1. మనుమలనెల్లఁ జూపి ............................. గర్వసంపదన్.
2. హర్తకుఁ గాదు .................................. మాను టొప్పగున్

**II.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. 'మిత్రధర్మం' పాఠ్య సారాంశం వివరించండి.
2. 'నాపేరు ప్రజాకోటి' కవితలో దాశరథి అందించిన సందేశాన్ని తెలియజేయండి.

**III.** ఈ కింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (1×6=6)

1. పాల్కురికి రచనలు తెలిపి, వాటిని సంక్షిప్తంగా వివరించండి.
2. 'బతుకమ్మ' పండుగ వెనుక ఉన్న ఆచార, సంప్రదాయాలను వివరించండి.

**IV.** ఈ కింది ప్రశ్నలలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. (2×4=8)

1. 'గొల్ల రామవ్వ' కథ సారాంశాన్ని పరిచయం చేయండి.
2. 'బిచ్చగాడు' కథలోని ప్రయాణికుల మనస్తత్వాన్ని విశ్లేషించండి.
3. స్నేహలతాదేవి ఆత్మవిశ్వాసాన్ని వివరించండి.
4. 'ఇన్సానియత్' కథలోని సందేశాన్ని చర్చించండి.

**V.** ఈ కిందివానిలో **రెండింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి. (2×3=6)

1. ఆనవాల అంతుదెలియక ఆగమైపోతారయా
2. మనలోమన చీలిక మృత్యుదేవికి నాలుక

3. అత్యుత్తమ ధనములు శస్త్రాస్త్రములు
4. గోవింద దర్శనోత్సాహి యగుచు

**VI.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. సజ్జనుడి మాటతీరును తెలుపండి.
2. 'గురువుతత్త్వం' వివరించండి.
3. 'నాపేరు ప్రజాకోటి' పాఠ్యాంశం ఆధారంగా కవి వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.
4. 'మహైక'లోని ఐకమత్య భావనలను వివరించండి.

**VII.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)

1. తెలంగాణ తెలుగు మిగతా ప్రాంతాల తెలుగుకంటే భిన్నమైనది. ఎందుకు?
2. అన్నదాన ప్రాముఖ్యతను తెలుపండి.
3. 'తాత జాగీరు' జాతీయాన్ని వివరించండి.
4. 'గోలకొండ' పత్రిక అభివృద్ధికి రాజాబహద్దుర్ గారు ఎలా తోడ్పడ్డారు?

**VIII.** ఈ కిందివానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు రాయండి. (2×3=6)
(పాఠ్యాంశ కవులు / రచయితలు)

1. నన్నయ కవిత్వ గుణాలను తెలుపండి.
2. ఏనుగు లక్ష్మణకవిని పరిచయం చేయండి.
3. గడియారం వారి సాహిత్యసేవను వివరించండి.
4. రావి ప్రేమలత రచనల గురించి సంగ్రహంగా పేర్కొనండి.

**IX.** ఈ కింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)
(పద్యభాగం నుండి)

1. ద్రోణుడి మిత్రుడి పేరేమిటి?
2. శ్రీకృష్ణ-కుచేలులు ఎవరి వద్ద విద్యాభ్యాసం చేసారు?
3. నృసింహ శతకకర్త ఎవరు?
4. తెలంగాణలో గొప్ప అచల గురువు ఎవరు?
5. దాశరథి ప్రసిద్ధ నినాదమేది?
6. కాలాన్ని కవి దేనితో పోల్చాడు?
7. పువ్వులు పరిమళాన్ని ఎప్పుడు వ్యాపింపజేస్తాయి?
8. మనిషి ఎలా బ్రతకాలి?

**X.** ఈ కిందివానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం రాయండి. (5×1=5)
(గద్యభాగం నుండి)

1. 'శతపత్రం' గ్రంథానికి లభించిన అవార్డు ఏది?
2. 'లాట్‌సాహెబ్' పదానికి మూలపదం?
3. మానవతా దృక్పథానికి మూలమేది?
4. బతుకమ్మ పండుగలో ఏ పూలకు అగ్రస్థానం ఇస్తారు?
5. జాతీయాలలో ఏ చరిత్ర కళ్ళకు కట్టినట్లుంటుంది?
6. 'లొల్లిలో లొల్లి' జాతీయం ఆధారంగా ఒక వాక్యం రాయండి.
7. 'స్త్రీ విద్యాభిమానం' గల ప్రముఖుడెవరు?
8. మన సమాజంలో ఆనాటి దురాచారాలు ఏవి?

**XI.** ఈ కిందివానిలో **ఒకదానికి** సమాధానం రాయండి. (1×5=5)

1. మీ కళాశాల నుండి వెళ్ళిన విహారయాత్ర గురించి తల్లిదండ్రులకు లేఖ రాయండి.
2. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం కొరకు జిల్లా కలెక్టర్ గారికి లేఖ రాయండి.

**XII.** ఈ కింది పదాలలో **నాల్గింటిని** విడదీసి, సంధిపేరు, సూత్రం రాయండి. (4×3=12)

1. శాఖాగ్ర
2. కానిదెవడు
3. ఏడజూచిన
4. నిష్ఠురోక్తి
5. ముత్యమట్లు
6. వాలుఁగన్నులు
7. అణ్వస్త్రం
8. అవ్విహగము

**XIII.** ఈ కింది పదాలలో **నాల్గింటికి** విగ్రహవాక్యాలు రాసి, సమాసాల పేర్లు రాయండి. (4×2=8)

1. శబ్దధాటి
2. అజ్ఞాని
3. ఆలుపిల్లలు
4. చూతఫలము
5. భూషణవికాస
6. శిథిలవస్త్రంబు
7. దయాపయోధి
8. పుత్రలాభం

**XIV.** ఈ కింది అంశాలలో **ఒకదానిని** గురించి వ్యాసం రాయండి. (1×5=5)

1. యువత–జీవననైపుణ్యాలు
2. జాతీయ విపత్తులు
3. యువతపై సోషల్ మీడియా ప్రభావం

**XV.** ఈ కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోనికి అనువదించండి. (5×1=5)

1. There is no substitute for hard work.
2. Language is the dress of the thought.
3. A poor workman blames his tools.
4. Maturity comes with experience not age.
5. Learn as if you live forever.

**XVI.** ఈ కింది వ్యాసాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (5×1=5)

ఆధునిక వచన సాహిత్యంలో కథానిక ప్రక్రియ ప్రత్యేక స్థానాన్ని పొందింది. ప్రాచీన సాహిత్యంలో వినిపించే కథలు నేటి కథానిక సాహిత్య పరిధిలోనికిరావు. కథానిక ఆంగ్ల సాహిత్య ప్రభావంతో ఆధునికలక్షణాలతో విభిన్న ప్రయోగధోరణులతో వర్తమాన పరిణామాలకు అనుగుణంగా నడుస్తుంది. ఆంగ్లంలో "short story" అనే పదానికి సమానార్థకంగా తెలుగులో కథ, కథానిక అనే పర్యాయపదాలను వాడుతున్నాం. ఈ కథానిక పదం “కథ్” ధాతువునుంచి పుట్టింది. దీనికి మాట్లాడుట, చెప్పుట, సంభాషించుట అనే భేదాలున్నాయి. కథానిక ప్రస్తావన ‘అగ్నిపురాణం’లో కనిపిస్తుంది. సంస్కృతంలో ఇతివృత్త భేదాన్ని బట్టి ‘ఆఖ్యాయికా, కథా, ఖండకథ, పరికథా, తథాకథానికేతి మన్యతే గద్యకావ్యంచ పరికథా’ అని అగ్నిపురాణం కథాభేదాలను పేర్కొంది. అంతేగాకుండా సుదీర్ఘంగా గాక క్లుప్తతతో బిగువైన కథనంతో ఉదాత్త అంశాలతో భయాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తూ కరుణ, అద్భుత రసపోషణతో ఆనందాన్ని అందించడమే కథానిక లక్షణంగా చెప్పబడింది. తొలి కథారచయితగా ఎడ్గార్ ఎలన్‌పో “ఒకే సంఘటనను అది యథార్థమైనా, కల్పనాత్మకమైనా తక్కువ సమయంలో చదువగలిగే సాహిత్య ప్రక్రియ” అని కథానికను నిర్వచించాడు. తెలుగు కథానికపై తొలి సిద్ధాంతగ్రంథం రచించిన డా॥ పోరంకి దక్షిణామూర్తి కథానికను “ఏకాంశవ్యగ్రమై, స్వయంసమగ్రమైన కథాత్మక వచన రచనా ప్రక్రియ” అని నిర్వచించాడు.

ప్రశ్నలు

1. ‘కథానిక’ పదం ఎలా పుట్టింది?
2. ‘కథానిక’ ప్రస్తావన ఏ పురాణంలో ఉంది?
3. 'short story' అనే పదానికి సమానార్థకంగా తెలుగులో పదం ఏది?
4. తొలి కథారచయితగా ఎవరిని భావిస్తున్నాం?
5. తెలుగు కథాసాహిత్య తొలి సిద్ధాంత పరిశోధకుడు ఎవరు?